మన ప్రజాప్రతినిధి దినపత్రిక
సోమవారం జూలై 7 2025


# నేరేడుచర్ల మండలంలో
## చిల్లేపల్లి శివారులో పేకాటరాయుళ్ల హవా...

-నేరేడు చర్ల మండలం చిల్లేపల్లి శివారులో 17మంది పేకాట ఆడగా 5ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు..

-మిగతా 12 మంది పరారీలో ఉన్నారు అని నేరేడు చర్ల మండలం ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు

-పేకాటలో కొందరు బడా నాయకులు కూడా ఉన్నారు అనేది పెద్ద ఎత్తున గుసగుసలు




-జూదర్ల అడ్డ నేరేడుచర్ల గడ్డ

రోజు రోజుకి రెచ్చిపోతున్న పేకాట రాయుళ్ళు

-పేకాటరాయుళ్లపై పోలీసులు రైడ్ జరిపి అరెస్టు చేసినా ఈజీ మనకి అలవాటు పడ్డ కొంతమంది వ్యక్తులు.


-ఈ జూదాల వైపు ప్రయాణం కొనసాగిస్తున్నారు.

-జూదాల కోసం అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని చేతులు కాల్చుకుంటున్నారు.

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 17 మందిలో 5ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు. చిల్లేపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దీంతో పేకాట ఆడుతున్న నేరేడు చర్ల మండలం కు చెందిన ఐదుగురు అరెస్ట్ చేయగా మిగతా 12 మంది పరారీలో ఉన్నట్టు నేరేడు చర్ల మండలం ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు..పేకాట జోరు పోలీసులు వస్తున్నట్లు అనుమానం వస్తే క్షణాల్లో మకామును అప్పటికప్పుడే వేరే ప్రదేశానికి మారుస్తున్నారు. నిత్యం ఏదో ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం. గతంలో కూడా నేరేడు చర్ల మండలంలో కోడిపందాలు పేకాట నిర్వహిస్తున్నారని ప్రజల సమాచారం మేరకు ప్రజాప్రతినిధి పత్రిక కథనంలో రాయడం జరిగింది. ఇకనైనా పేకాట బందు పడుతుందా అని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు వేచి చూడాలి.

# స్మార్ట్ మీటర్లు వద్దు... పాత మీటర్లే ముద్దు

మనప్రజాప్రతినిధి//రేణిగుంట:స్మార్ట్ మీటర్ల వినియోగంతో బెంబేలెత్తిపోతున్న చిరు వ్యాపారస్తులు....రేణిగుంట కు చెందిన శంకర్ రెడ్డి నిరుద్యోగ యువకుడు తల స్వసక్తితో పాత చెక్పోస్ట్ కూడలి వద్ద సిమెంట్ బ్రిక్స్ తయారుచేసి విక్రయిస్తూ అలాగే నాలుగు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.జూలై నెల స్మార్ట్ మీటర్ బిల్లు 20వేల రూ. రావడంతో శంకర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తన నిస్సహాయతను వ్యక్తం చేశాడు.మామూలు మీటరు ఉన్నప్పుడు 3000 రూ. నుండి 7,000 రూ. లోపల కరెంట్ బిల్లు వచ్చేదని వాపోయాడు.పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని స్మార్ట్ మీటర్లు ఎత్తివేసి, పాత వాటినే కొనసాగించాలని ఆయన అభిమానగా ఆయనకు ఓట్లు వేసి, మరి కొందరి దగ్గర ఓట్లు వేయించామని ప్రాధేయ పడుతూ వెల్లడించారు.



-స్మార్ట్ మీటర్ల వినియోగంతో బెంబేలెత్తిపోతున్న చిరు వ్యాపారస్తులు....



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్లో మహనీయుల చౌరస్తాలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 89వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన సందర్భంగా, మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ మాజీ ఉప ప్రధాన మంత్రి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కోసం బడుగు బలహీన వర్గాల కోసం , ఎంతో కృషి చేశారు, అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పార్లమెంట్లో పొందుపరిచి స్త్రీల హక్కుల కోసం కూడా పోరాడినారు, అనీ, చెప్పుకోవచ్చు అన్నారు, ఒక్క మాటలో. చెప్పాలంటే.డా. బి. అర్ అంబేత్కర్ రైటర్,బాబు జగ్జీవన్ రామ్ ఫైటర్ అని చెప్పుకోవచ్చు,అని తెలిపారు, అందుకే ఆదివారం రోజున అతని 89వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా తదితరులు పాలుగోన్నారు, ఈ కార్యక్రమంలో, గడ్డం శ్రీనివాస్, అనిల్ కుమార్, బూడిద వెంకటేష్, రమేష్ చారి ,కొమ్ము ఇలా కాంత్ , రామగిరి విజయ శంకర్, గడ్డం గిరి, గాదే రమేష్, బి ఆర్ పి ఎస్ నిర్వాహకులు మహంకాళి భిక్షు తదితరులు పాల్గొన్నారు.




# రగ్బీ పోటీలకు ఏడుగురు ఎంపిక






మనప్రజాప్రతినిది//మెదక్ జిల్లా చేగుంట జులై 6: సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 18 బాల,బాలికల, రగ్బీ పోటీల సెలక్షన్స్ లో మెదక్ జిల్లా నుండి ఏడుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు. ఎంపికైన వారిలో చేగుంట మండలకేంద్రం లోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన నందిని,దీపిక, సంపూర్ణ, స్టాండ్ బై గా అంకిత ఉన్నారు.బాలుర విభాగంలో తూప్రాన్ లోని బాలుర,గురుకుల కళాశాల చెందిన విష్ణు, శ్రీ చరణ్, రాకేష్, కార్తీక్ స్టాండ్ బై గా సెలెక్ట్ అయ్యాడు. బాలికల పోటీలు ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు,ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్, లో జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని,అలాగే బాలురు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు డెహ్రాడూన్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా టీంకు కోచులుగా నవీన్, రంగీలా, వ్యవహరించారు. మెదక్ జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికైనందుకు చేగుంట స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ సుమతి, రజిత,తూప్రాన్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపల్ తారాసింగ్, హర్షం వ్యక్తం చేశారు

# మొహరం




మనప్రజాప్రతినిధి//చేగుంట జులై 6:చేగుంట మండల కేంద్రంలో ఘనంగా మొహరం వేడుకలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగానికి,పతిక అని, మహమ్మద్ ప్రవక్త మనవళ్లు , ఇమామే హసేన్, ఇమామే హుస్సేన్, విరోచిత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ మొహరమని అన్నారు, మొహరం పండుగ ఇస్లామిక్, క్యాలెండర్ లో మొదటి నెలలో హిందూ ముస్లిం, కలిసి జరుపుకునే పండుగ అని, కర్బలా యుద్ధంలో ఇమామ్ హుస్సేన్,అతని అనుచరుల మరణాన్ని గుర్తు చేసుకునే పండగ మొహరం పండుగ. కేవలం ముస్లింలకు, మాత్రం కాకుండా, ఇతర మతాల, కలుసుకుని జరుపుకున్న ముఖ్యమైన సంస్కృతిగా పండుగ అని అన్నారు, మొహరం రోజున పీర్లలను ఉదయం డబ్బులతో గ్రామం లో, విధుల్లో కుండా,ఊరేగింపుగా తీసుకెళ్తారు, కొన్ని ప్రాంతాల్లో భక్తులు,తమ విశ్వాసాన్ని,చాటుకోవడానికి,ఒళ్ళు కోసుకోవడం, కోరడలతో కొట్టుకోవడం,వంటి ఆచారాలు కూడా పాటిస్తారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ అలీ, షాబిల్,అలీ, అహ్మద్ అలీ, అజ్గర్ అలీ, జాఫర్, సాహెబ్, గౌస్, వాజిద్, సర్వర్, రఫీక్, సద్దాం, జానీ,షరీఫ్, బాబా,షకీల్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఉపప్రధాని బాబుజగ్జీవన్ రామ్



మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా:మాజీ ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు శ్రీ కొన్నింటి మాణిక్ రావు ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ లిదళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేసి, భారత ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ వారి ఆశయాలను కొనసాగించాలన్నారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పాక్స్ చైర్మన్ మచ్చెందర్ ,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,యువ నాయకులు మర్తుజ,దీపక్ అప్పీ,రాథోడ్ భీమ్ రావు నాయక్,మోహన్,అశోక్ రెడ్డి,విజయ్ రాథోడ్,ప్రవీణ్ మెస్సీ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిష్కరిస్తా
## మంత్రి శ్రీ ధర్ బాబు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్:మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల మిడోస్ కాలనీ వాసుల యొక్క సమస్య లను జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలిసిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వారికీ వివరించడం జరిగింది.అందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి సమస్య లను పరిష్కారించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.